

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 3 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22


## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

సీజనల్ వ్యాధుల పైన అప్రమత్తం గా ఉండాలి

వసతుల కల్పన కు కృషి

రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య:** నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో

మిగతా 4లో..



# విద్య, వైద్యం కు పెద్దపీట

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2,మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వం విద్య,వైద్యంకు పెద్ద పీట వేస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బాలుర, హాస్టల్ ప్రారంభించారు. మూడవ సంవత్సరం చదువుతున్న మెడికల్ కాలేజ్ విద్యార్థిని దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో..

వైద్యరంగంలో నూతన టెక్నాలజీ వినియోగించుకొని ముందుకు సాగాలి

జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాం

ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసమే 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## అవసరం కొండంత

# వచ్చినవి గోరంత

యూరియా కోసం రైతుల అష్ట కష్టాలు

తెల్లవారుజామునే సొసైటీ వద్ద రైతుల క్యూలైన్లు

క్యూలైన్లతో కిక్కిరిసిన సొసైటీ ప్రాంగణం

గంటల తరబడి యూరియా బస్తాల కోసం రైతుల పడిగాపులు

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల రంగ ప్రవేశం



3 లో


మరింత యూరియా కోటను సాధించడం కోసం ఢిల్లీకి వెళ్లనున్న మంత్రివర్గం

రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## శ్వేతార్క గణపతికి

# లక్ష గరిక పూజ

గణపతి నామ స్మరణల మధ్య లక్ష గరికల కూర్పు



2 లో

## భారీగా

# గంజాయి పట్టివేత

ఒరిస్సా - ఆంధ్రా బార్డర్ నుండి పాకాలకు గంజాయి తరలింపు

రూ.3.81 కోట్ల విలువైన 763 కిలోల గంజాయి సీజ్

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




3 లో



2 లో

## కల్వకుంట్ల కుటుంబంలో

# చిచ్చు పెట్టింది కాంగ్రెస్సే

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

# విద్య, వైద్యం కు పెద్ద పీట

మొదటి పేజీ తరువాయి..

ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రం లోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు.తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు.ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు.అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు.వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం విద్య,వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర అటవీ,దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును ఆపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో



పంచాయతీరాజ్,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్,డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## కల్వకుంట్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది కాంగ్రెస్సే

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్, కల్వకుంట కుటుంబంలో చిచ్చు పెట్టింది కాంగ్రెస్ అని పార్టీ కార్యక ర్తల అభీష్టం మేరకే కల్వకుంట్ల కవిత ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి నష్టం కలిగిస్తే ఎవరి పైనా చర్యలు తప్పవన్నారు. కవిత వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ ఉందని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినందుకే ఆమె పై వేటు వేశామని ఆయన వ్యాఖ్యనించారు.

## శ్వేతార్క గణపతికి లక్ష గరిక పూజ

### గణపతి నామ స్మరణల మధ్య లక్ష గరికల కూర్పు

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 2: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రోత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారికి లక్ష గరికలతో, గణపతి నామ స్మరణలతో లక్ష గరిక పూజను ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యంత శ్రద్ధగా ,గణపతి నామ స్మరణల మధ్య స్వామివారికి అర్పించే లక్ష గరిక కట్టలను క్రమ పద్ధతిలో తయారుచేసి గణపతి స్వామి వారికి లక్ష గరికలను అర్పించారు. లక్షగరిక పూజను బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ, బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో దేవాలయ





ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ గురు స్వామి దేవులపల్లి సదానందం భాస్కరరావు రాజిరెడ్డి నిర్వహణలో దేవాలయ కార్యకర్తలు సుజాత సులోచన రమాదేవి సాయి కుమారి విజయకోటి విజయలక్ష్మి ఉమాదేవి ఉమారాణి అరుణ లక్ష్మీ కల్పన సుజాత మల్లిక రజిత కవిత గౌతమ్ చందు సరోజన అనురాధ వీరేందర్ మహేష్ రెడ్డి పవన్ కుమార్ సాత్విక్ యశ్వంత్ వెంకట సాయి తేజ దేవాలయ సిబ్బంది లక్క రవి మేనేజర్ దుర్గం సుదీర్ అసిస్టెంట్ మేనేజర్ మనీ పి ఆర్ ఓ గంటా శ్రీనివాసరావు పద్మ వనమాల పద్మ కేత శ్రావణి వజ్రమ్మ తదితరుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ భవన్లో భక్తులకు తిగుళ్ల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యూరియా కోసం

# రోడ్డెక్కి ధర్నా చేసిన రైతులు

## ఎస్ఐ ఏవో సిఇఓ జోక్యంతో సద్దుమణిగిన సమస్య

మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ సొసైటీ ఆవరణలో వానకాలం పంటలకు కావలసిన యూరియా కోసం రైతులు మంగళవారం తెల్లవారుజాము నుంచి చెప్పులనుతో క్యూ లైన్ ఏర్పాటు చేశారు. దాదాపు నాలుగు గంటల వరకు యూరియా బస్తాల కోసం నిరీక్షణ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆగ్రహించిన రైతులు అంబేద్కర్ చౌరస్తా సొసైటీ బిల్డింగ్ సమీపంలో రోడ్డెక్కి ధర్నాకు ఉపక్రమించారు. గంటపాటు





పెద్ద ఎత్తున రైతులు ప్రధాన రోడ్డుపై బైఠాయించడంతో పరకాల, జమ్మికుంట, చిట్యాల ప్రాంతాలకు వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ అశోక్ తన పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగ్రికల్చర్ ఏవో సురేందర్ రెడ్డి ని ధర్నా చేస్తున్న రైతుల వద్దకు పిలిపించి సమస్యను పరిష్కరించి రైతులకు యూరియా సరఫరా చేయాలని కోరారు. రైతులతో ఎస్ఐ చర్చలు జరిపి ఫలించడంతో ధర్నా విరమింపజేశారు. అనంతరం సొసైటీ సీఈవో అప్పం సాగర్, అగ్రికల్చర్ ఏఈఓ, సిబ్బంది రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు.

# భారీగా గంజాయి పట్టివేత



వరంగల్ మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా పాకాల అడవుల్లో గుట్టుగా గంజాయిని దాచి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను వరంగల్ పోలీసులు పట్టుకున్నారు.సుమారు 3.81 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హనుమకొండలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాకాల అటవీ ప్రాంతంలోని చిలుకలగుట్టపై నుంచి అనుమానాస్పదంగా కొందరు బస్తా సంచులు తీసుకు వస్తున్నట్లు పోలీసులకు సోమవారం సాయంత్రం సమాచారం అందింది. దీంతో వరంగల్ డ్రగ్ కంట్రోల్ బృందం, ఖానాపురం పోలీసుల ఆధ్వర్యంలో ని పోలీసుల బృందం చిలుకలగుట్ట ఏరియాలో తనిఖీలు చేపట్టారు.అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు బస్తా సంచులను ఒక పల్సర్ వాహనంపై రవా ణా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వెంటనే నర్సంపేట రూరల్ సీఐ సాయి రమణ, ఖానాపురం ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో అక్కడ ఉన్న నలుగురు అపరిచిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న బస్తా సంచులను పరిశీలించగా ఆ సంచుల్లో గంజాయి ఉంది. ఆ నలుగురిని విచారణ చేయగా అడవిలోని చిలుకల గుట్ట పైన మరికొన్ని గంజాయి బస్తాలను దాచి ఉంచినట్లు తెలిపారు. ఇవన్నీ ఒరిస్సా - ఆంధ్రా బార్డర్ నుంచి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఖానాపురం పోలీసులు, డ్రగ్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో పోలీసులు చిలకలగుట్ట పైకి వెళ్లి వెతకగా అక్కడ దాచి ఉంచిన మరో 19 బస్తాల ఎండు గంజాయి స్వాధీన పరుచుకున్నారు.

**ముఠా సభ్యుల అరెస్టు..** పోలీసులకు పట్టుబడ్డ నలుగురు నిందితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి మండలం గుంపిన గండి గ్రామానికి చెందిన అందాల పాండు రెడ్డి,ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా కలిమెల ప్రాంతానికి చెందిన గుల్లారి మునిరాజ్,ఒరిస్సా రాష్ట్రంలోని రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా చిత్రకొండ ప్రాంతానికి చెందిన కొప్పు కోటయ్య, సూర్యాపేట జిల్లా అనంతగిరిమం డలం పోలవరం తండాకు చెందిన భూక్య సాయికు మార్ ఉన్నారు.ఈ ముఠాలో వీరితోపాటు మరో నలుగురు పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని కలిమెల మండలం గుర్రలూరు గ్రామానికి చెందిన రమేష్, గిల్లమడుగు ప్రాంతానికి చెందిన మజ్జిగ కృష్ణ. నిమ్మలపాలెం ప్రాంతానికి చెందిన రమేష్ తో పాటు ఈ గంజాయిని కొనుగోలు చేస్తున్న వ్యక్తి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ప్రాంతానికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తిని గుర్తించినట్లు వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని సీపీ వెల్లడించారు.

ఒరిస్సా టు కర్ణాటక..చిలకలగుట్టపైన పోలీసుల కంటపడకుండా బస్తాలు ఉంచి వాటిపైన వర్షానికి తడవకుండా కవర్ కప్పి దాచి పెట్టారని తెలిపారు.అక్కడి నుంచి సూర్యాపేట మీదుగా కర్ణాటక ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా తమ డ్రగ్ కంట్రోల్ టీంకు వచ్చిన పక్కా సమాచారంతో ఖానాపురం పోలీసులు, స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడిగా జాయింట్ ఆపరేషన్ చేసి పెద్ద ఎత్తున 23 సంచుల గంజాయిని స్వాధీన పరుచుకున్నామని సీపీ తెలిపారు. పట్టుకున్న గంజాయి 763 కిలోలు ఉందని, దీని విలువ రూ.3,81,92,000 విలువ ఉంటుందని వెల్లడించారు. ఇంత పెద్ద ఎత్తున నిషేధిత గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఖానాపురం ఎస్సై రఘుపతి, వరంగల్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, డ్రగ్ కంట్రోల్ టీం, ఏఆర్ సీఐలను, ఆర్ఎస్ఐ, ఎస్ఐలను, ఏఆర్కానిస్టేబుల్ రివార్డులను అందించారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.మిగి లిన నలుగురు నిందితులను త్వరలోనే పట్టు కొని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు.

ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారు లు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించా రు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమి షనర్ మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐలు సాయి బాబు,రాజు లను అభినందించి నగదు అందచేశారు.





# రోడ్లు మరమ్మత్తు చేసి బస్సు సౌకర్యం కల్పించండి

## బురద రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపిన ప్రజలు

మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామం నుండి హనుమకొండ కు వెళ్లే ప్రధాన దారి వానలతో గుంతల మయం కావడం తో బస్సు సౌకర్యం నిలిచిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని ఏండ్లుగా మండలంలోని బంగ్లా పల్లె నుండి వేములపల్లి మీదిగా హనుమకొండకు ప్రజల సౌకర్యార్థం బసౌకర్యం ఏర్పడింది. కాగా ఇటీవల కురిసిన వర్షాలతో కరీంనగర్ జిల్లా మరిపెల్లి గూడెం నుండి వెంకటేశ్వర్ల పల్లి, వేములపల్లి వరకు ప్రధాన రోడ్డు గుంతల ఏర్పడి నీరు నిలవడంతో ఆర్టీసీ డిపార్ట్మెంట్ బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు. దీంతో వేములపల్లి గ్రామంలోని ప్రజలు విష జ్వరాలు వివిధ రకాల కారణాలతో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మంగళవారం గ్రామస్తులు పార్టీలకతీతంగా వేములపల్లి నుండి కాసులపాడు అలాగే వేములపల్లి నుండి మరిపెల్లి గూడానికి వెళ్లే ప్రధాన రోడ్ల బురదమయంగా మారడంతో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు కళ్ళు తెరిచి రోడ్లు మరమ్మతులు చేపట్టి బస్సు సౌకర్యం కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# భూభారతి దరఖాస్తులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



చెన్నారావుపేట సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్: మంగళవారం చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయాన్ని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ తనిఖీలు భూభారతి దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను తనిఖీ నిర్వహించి విద్యార్థుల యోగక్షేమాలతో పాటు, విద్యా విధానాన్ని, భోజన సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. రికార్డులను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిలావర్ మోహమ్మద్ అభిద్ అలీ, మండల గిర్ధవర్ రషీద్, సీనియర్ అసిస్టెంట్ అంజద్ తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

సిటి స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి లో అన్ని విభాగాలను పరిశీలించారు . ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం జనగామ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు . సమీక్షలో మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణ లపై చర్చించారు. పీహెచ్సీ, సిహెచ్సి , సి ఎం ఎస్ ల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు . మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న హాస్టల్ ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల కట్టడి పై చర్చించారు . ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలని మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు . వైద్య సేవలలో నిర్లక్ష్యం చేయకూడదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు . సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , డిఎంహెచ్వో మల్లికార్జున్,




సూపరింటెండెంట్ రాజలింగం , మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగరాణి , వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు .







## అసంపూర్తి గా ఉన్న గానుగుపహడ్ బ్రిడ్జి గురించి ఆరోగ్యశాఖ మంత్రి కి వినతి పత్రం ఇచ్చిన యాసారపు కరుణాకర్

జనగామ టౌన్ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా ఆసుపత్రి లో సీటీ స్కాన్ ను ప్రారంభించడానికి వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు గానుగుపహాడ్ బ్రిడ్జి పూర్తి అయ్యే లాగ చూడాలని గానుగుపహాడ్ చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ వినతి పత్రం అందజేశారు. అసంపూర్తి గా ఉన్న వంతెన వద్ద ఉన్న తాత్కాలిక రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అని ప్రభుత్వం వంతెన ను నిర్మించి ప్రజల కష్టాలను తీర్చాలని కొరినారు. ఈ కార్యక్రమం లో దడిగే సందీప్, గోంగల్ల కుమార్,కూరాకుల నాగరాజు, యాసారపు పరుషరాములు,చిక్కుడు వెంకటేష్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## డ్రైన్ లలో చెత్త తొలగింపు చేపట్టాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 7,41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి తనిఖీలు



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: డ్రైన్ లలో చెత్త తొలగింపు ప్రక్రియ చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.మంగళ వారం బల్దియా పరిధి లోని 41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీల తో పాటు 7 వ డివిజన్ లో డ్రైన్ లు నాలా ల స్థితి గతులను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నాగమయ్య గుడి ప్రాంతంలో పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో అధికారులు సానిటేషన్ తనిఖీలు రెగ్యులర్ గా చేపట్టాలని, సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు ఐన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పోశాల పద్మ, స్వామి, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్ ,డి ఈ రాగి శ్రీకాంత్ ,సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### కుడా చైర్మన్, బల్దియా కమిషనర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ,చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూకుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు







సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయిన సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్సు గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు.నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆసుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక అక్షరాస్యత అందించడానికి ఉపాధ్యాయులు సన్నదంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు పాఠశాల విద్యా అభ్యసన లో డిజిటల్ విద్య అవసరమని అందుకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండి డిజిటల్ విద్య బోధనపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం 6 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం డిజిటల్ అక్షరస్యత బోధను ను ప్రారంభించిన నేపథ్యంలో మ్యాథమెటిక్స్ ఫిజికల్ సైన్స్ టీచర్లకు సిజెఐటి లో డిజిటల్ కంటెంట్ మీద ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండేడిజిటల్ టెక్నాలజీలను అర్థం చేసుకుని వాటిని ఉపయోగించి సమాచారాన్ని కనుగొనడంతో పాటు విశ్లేషించడం, సృష్టించడం ఇతరులతో పంచుకోవడం వంటి పనులు చేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా ఆప్ డేట్ అవ్వాలని,




డిజిటల్ ప్లేటఫారం ల ద్వారా మెటీరియల్ ని జిల్లా స్థాయి లో తయారు చేసుకోని, మండల స్థాయిలో ఉపాధ్యాయులకు అందించాలన్నారు.చిన్నప్పటి నుండే విద్యలో డిజిటల్ అక్షరాస్యత చాలా ముఖ్యమైన అంశమని, విద్యలో డిజిటల్ అక్షరాస్యత, విద్యార్థులు ఆన్లైన్ కంటెంట్ను చదివేటప్పుడు, సంభాషించేటప్పుడు నిర్దిష్ట డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. డిజిటల్ కంటెంట్ను సృష్టించడానికి, సహకరించడానికి పంచుకోవడానికి అలాగే బాధ్యతాయుతంగా చేయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాల ప్రాముఖ్యతను తరగతి గదిలో డిజిటల్ అక్షరాస్యతను బోధించే ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలన్నారు.కేవలం భోదన ఒక్కటే కాకుండా ప్రాక్టీకల్ గా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు . ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెట్ వర్కింగ్, కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ బిహేవియర్ లాంటి వివిధ అంశాలపై రూపొందించిన 6 నుండి 9 తరగతి పుస్తకాలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త ఏ ఎం ఓ శ్రీనివాస్, డి ఎస్ ఓ ఉపేందర్, డి ఆర్ పీలు శ్రీకాంత్,కృష్ణ వేణి, కృష్ణయ్య,మాధవరావులు పాల్గొన్నారు.

# వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ

### వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

వరంగల్, సెప్టెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య: వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిర్వాహకులను హెచ్చరించారు.మంగళవారం సాయంత్రం వరంగల్ పట్టణం చింతల్ యఖుబ్ పురాలో గల ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ వసతి గృహాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం రాత్రి భోజనం తయారు చేయకపోవడం, భవనంలో అంతర్గత లైటింగ్ లేకపోవడం, గ్రౌండ్ లో వరదనీరు నిల్వ ఉండడం పై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఏ విషయమైనా వెంటనే పై





అధికారులకు, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అన్నారు. వెంటనే వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పెట్టెలో వేయాలని విద్యార్థులకు సూచించారు. బంకర్ బెడ్లను పరిశీలించి, మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. భవనాన్ని పెయింటింగ్, ఓపెన్ డ్రైన్స్ లకు కవరింగ్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ లో విద్యార్థుల ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు.గ్రౌండ్ ను వెంటనే చదును చేయడంతో పాటు విద్యార్థుల కొరకు వాలి బాల్, బ్యాడ్మింటన్ నెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఓపెన్ డార్మెటరి షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డిటీడీఓ సౌజన్య, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, డిసి ఓ సురేందర్, ప్రిన్సిపాల్ హేమంత్ , వైస్ ప్రెసిపాల్ మధు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డే కేర్ సెంటర్ వృద్ధులకు ఆసరాగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్:డే కేర్ సెంటర్ వృద్ధులకు ఆసరాగా నిలవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని డే కేర్ సెంటర్ను మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెడ్ క్రాస్ సొసైటీ వారికి కేటాయించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి డీ కేర్ సెంటర్ లో ఏర్పాటు చేసే సౌకర్యాలను వివరించారు. వృద్ధులు తమ చివరి దశలో ఆత్మీయ వాతావరణంలో గౌరవంగా, ఆనందంగా జీవించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సెంటర్ నడిపించబడుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ –వృద్ధులు మన కుటుంబానికి, సమాజానికి అద్దం. వారిని నిర్లక్ష్యం చేయకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించడం మనందరి బాధ్యతని. ఈ డే కేర్ సెంటర్ వృద్ధులకు నిజమైన ఆసరాగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిఎంహెచ్వో మధుసూదన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీనివాస్, క్రిష్ణ మోహన్ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్: ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులకు, పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు తయారు చేసే అంశంపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యా, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనులు మరమ్మతులు, పరిహారాన్ని అందజేసేందుకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పారదర్శకంగా, వేగవంతంగా సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై సమయానుకూలంగా నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విపత్తు సమయంలో తక్షణ సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలపై ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎద్దు వ్యవసాయం వదిలేసి యూరియా కోసం

# రైతన్నల బాధలు





**తెల్లవారక ముందే యూరియా కోసం**

**సొసైటీల ముందు బారులు తీరిన రైతులు**

**క్యూ లైన్ లో నిలబడిన రైతుకు ఫిట్స్ రావడంతో**

**సకాలంలో స్పందించి తన వాహనంలో ఎక్కించుకొని**

**ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించిన ఎస్ ఐ రాజ్ కుమార్**

**ప్రాణాపాయం తప్పిందన్న వైద్యులు**

కొత్తగూడ సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య ): రైతులకు ఎప్పుడూ బాధలే బాధలు వ్యవసాయం కోసం తమ రక్తాన్ని చెమట రూపంలో మార్చి పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు ఎప్పుడు బాధలే రైతులు ఎప్పుడు కష్టాన్ని నమ్ముకుని వ్యవసాయం చేస్తూ ఉంటారు అయితే ఆ రైతులకు సరైన వర్షాలు లేకపోయినా ప్రకృతి విపత్తులు సంభవించిన నష్టపోయేది రైతులే అయినా కూడా ఆ రైతులు ఎంతో శ్రమ కోర్చి మళ్ళీ వ్యవసాయం చేస్తూ ఉంటారు అయితే ఈసారి రైతులకు మరో కష్టం వచ్చి పడింది ఎంతో కష్టపడి సాగు చేసుకుంటున్న పంటలను కాపాడుకునేందుకు యూరియా దొరకడం లేదు రైతులు ఎద్దు వ్యవసాయం వదిలేసి సొసైటీ ఆఫీసుల ముందు తెల్లవారకముందే వచ్చి తిండి తిప్పలు లేక గంటల తరబడి నిలబడిన కూడా ఒక యూరియా బస్తా కూడా దొరకడం లేదు దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ యూరియా దొరుకుతుందా దొరకదా మా పంటల పరిస్థితి ఏమి కావాలి అని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు యూరియా కోసం మంగళవారం రోజున మండల లోని పోగుళ్లపల్లి పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో యూరియా బస్తాల కోసం తెల్లవారకముందే రైతులు వచ్చి లైన్ లో నిలబడినారు యూరియా కోసం లైన్లో నిలబడిన ఎదుల్లపల్లి గ్రామానికి చెందిన ఆవుల నారాయణ అనే రైతుకు ఫిట్స్ రావడంతో అక్కడే ఉన్నటువంటి కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్ తన వాహనంలో కొత్తగూడ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణపాయ తప్పిందని వైద్యులకు ఫోన్ చేసి సరైన సమయంలో వైద్యం చేయించిన ఎస్ఐ రాజకుమార్ నుపలువురుఅభినందించారు.

# గణపతి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపతి మండపంలో ప్రత్యేక పూజలు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్: గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వినా యక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మట్టి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా





జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అందరికీ వినాయ కుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత గణేశులనే ప్రతిష్ఠించుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివృద్ధిలో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాండ్ల రాయమల్లమ్మకి ఘన నివాళులు

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్**

రేగొండ, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): జయశంకర్ భూపాలపల్లి రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, నరసయ్య గౌడ్ల మాతృమూర్తి పెరుమాండ్ల రాయమల్లమ్మ ఇటీవల మరణించగా, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మంగళవారం సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కంకటి రాజవీర్ గౌడ్, భాగిర్తిపేట గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాములు గౌడ్, నాయకులు తడుక సుధాకర్ గౌడ్, జక్క రమేష్ గౌడ్, ముత్యాల



రాజబాబు గౌడ్, ఎండి సాబీర్ అలీ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు. రాయమల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.



## మహా అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం

**పరకాల ఎస్ ఐ విఠల్**

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం**

**గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ విఠల్**

పరకాల, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్, వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు అభినందనీయమని పరకాల ఎస్ ఐ విఠల్ అన్నారు. మంగళవారం వినాయక నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకొని పరకాల పట్టణంలోని 12 వ వార్డు లో పిట్ట వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాతలు పిట్ట రవి ఇందిర దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఎస్ ఐ విఠల్ ముఖ్య అతిథిగా హాజరై మహా అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకో వాలని తెలిపారు. అన్నదానం ఎంతో మంది ఆకలిని తీర్చు వస్తుందని ఇలాంటి కార్యక్రమా లు వినాయక చవితి వేడుకల్లో నిరంతం కొనసాగడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ విఠల్ ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిట్ట రవి, పిట్ట రఘు, పిట్ట దేవేందర్, పిట్ట కిషోర్, పిట్ట రమణ , సునీల్ , రాజు వీరన్న , వార్డు ప్రజలు, మహిళలలు పాల్గొన్నారు.



# అవసరం కొండంత వచ్చినవి గోరంత



యూరియా కోసం రైతుల అష్ట కష్టాలు

తెల్లవారుజామునే సొసైటీ వద్ద రైతుల క్యూలైన్లు

క్యూలైన్లతో కిక్కిరిసిన సొసైటీ ప్రాంగణం

గంటల తరబడి యూరియా బస్తాల కోసం రైతుల పడిగాపులు

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల రంగ ప్రవేశం

సంయమనంతో రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన పోలీసులు

ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున 400 బస్తాల పంపిణీ

నిరాశతో వెనుదిరిగిన రైతులు

గణపురం,రూరల్ సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: యూరియా కోసం రైతుల కష్టాలు మొదలయ్యాయి. కొండంత యూరియా అవసరమండగా గోరంత కేవలం 400 బస్తాలు రావడంతో గణపురం రైతు సొసైటీ ప్రాంగణం లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం యూరియా లారీ లోడ్ వస్తుందని తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెల్లవారుజామునే సొసైటీ వద్దకు చేరుకుని క్యూ లైన్ లో బారులు తీరారు. అప్పటివరకు సొసైటీ సిబ్బంది అధికారులు ఎవరూ లేకపోవడంతో ఒకవైపు మహిళలు మరొకవైపు పురుషులు రెండు లైన్లు బారులు తీరాయి. కేవలం 400 యూరియా బస్తాలు మాత్రమే రావడంతో క్రమంగా రైతులు సంఖ్య పెరుగుతుండడంతో వ్యవసాయ శాఖ సొసైటీ సిబ్బంది గణపురం ఎస్ఐ రేఖ





అశోక్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులను క్యూలైన్లలో వచ్చేలా ప్రయత్నం చేశారు. ఒకసారిగా భారీగా రైతులు తరలి రావడంతో వారిని అదుపు చేయడం పోలీసులకు తలనొప్పిగా మారింది. సుమారు రెండు గంటల పాటు సొసైటీ వద్ద గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో అదనంగా పోలీస్ సిబ్బందిని రప్పించి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి క్యూలైన్ల ద్వారా ఒక్కో రైతుకు ఒక్కో బస్తా ఇచ్చే విధంగా చీటీలను పంపిణీ చేశారు. క్యూలైన్ లో గంటల తరబడి నిలబడిన రైతులు యూరియా బస్తాలు దొరకకపోవడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ వైఫల్యాన్ని రైతులు నిలదీశారు. సకాలంలో యూరియా బస్తాలు అందకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జఫర్ గడ్, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య:దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్ 3 ప్యాకేజీ 6 పనులు పూర్తి చేయడానికి 1015కోట్ల నిధుల మంజూరు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, మంత్రి వర్గానికి మండల కాంగ్రెస్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దేవాదుల కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విశేష కృషి చేశాడని ఆ కృషికి ఫలితమే నిధులు మంజూరు అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య మాట్లాడుతూదేవాదుల ఫేజ్ 3 ప్యాకేజీ 6 ద్వారా ఉప్పుగల్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి కి వెళ్లే కాలువ పూర్తిగా నిర్మాణం జరుగుతుందని తద్వారా జఫర్గడ్ పెద్ద చెరువు ఆన్లైన్ రిజర్వాయర్ గా మారుతుందని అదేవిధంగా దంసా చెరువు నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. కానీ గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో అప్పట్లో ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఆ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రమే దృష్టి పెట్టిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన.ఇటీవల పనుల కోసం టెండర్లు పిలిచినా, కేటాయించిన టెండర్ అమౌంట్ సరిపోవడం లేదని కాంట్రాక్టర్లు పనులను నిలిపివేశారని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, అవసరమైన బడ్జెట్ను పెంచి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్నెబోయిన బిక్షపతి, గుజ్జారి



రాజు, మాజీ జెడ్పిటిసి ఇల్లందల బేబీ శ్రీనివాస్, జిల్లా నాయకులు కుల్లా మోహన్ రావు, బానోత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపీపీ అయోధ్య, పెద్దిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఇల్లందుల బాబు, భూక్య సురేష్, మండల నాయకులు ఇల్లందుల మొగిలి, అన్నెపు అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కల సారంగం, మంచాల అనిల్, యూత్ అధ్యక్షులు సందీప్ డేనియల్ మైనార్టీ నాయకులు ముజీప్, నల్లబోయిన రాజు, కుల్ల రాజు డాక్టర్ ఎం సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు




## మొగుళ్లపల్లి ఎం జె పి స్కూల్ లో హెల్త్ క్యాంపు

మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంజెపి స్కూల్లో మంగళ వారం పిహెచ్సి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో స్టూడెంట్స్కు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ లోని 138 మంది స్టూడెంట్స్ కు అన్ని రకాలుగా హెల్తి పరీక్షలు చేశారు. స్కూల్ సిబ్బంది, టీచర్స్,స్టూడెంట్స్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్కూలు చుట్టూ ఉన్న వాతావరణం పరిశీలించి తగిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శారద, స్కూల్ హెల్త్ సిబ్బంది, పిహెచ్సి సిబ్బంది. తదితరులున్నారు.

## మొగుళ్ళపల్లి హై స్కూల్ స్టూడెంట్ కు గోల్ మెడల్




మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని హైస్కూల్లో చదువుతున్న స్టూడెంట్ క్రీడా పోటీల్లో గోల్ మెడల్ సాధించినట్లు హైస్కూల్ హెచ్ఎం పింగిలి విజయపాల్ రెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ జి రాజయ్య లు చెప్పారు. గత నెల 23 నుండి ఈనెల ఒకటి వరకు పోలీసు శిక్షణ కళాశాల మామునూరు ఆవరణలో నాలుగవ ఎయిర్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ -7లో జడ్పీ హైస్కూల్ కు చెందిన దాదాపు 12 మంది ఎన్సిసి స్టూడెంట్స్ పాల్గొన్నారు. క్రీడ శిక్షణ పోటీల్లో వాలీబాల్,టంగ్ ఆఫ్ వార్ క్రీడా పోటీల్లో పాల్గొని స్టూడెంట్ మేరు సంజయ్ 100 మీటర్ల పరుగులు మొదటి స్థానం పొంది గోల్ మెడల్ సాధించినట్లు హెచ్ ఎం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంచి ప్రవర్తన, పట్టుదల నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, స్కూల్, విలేజ్ అభివృద్ధకి మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం పింగిలి విజయపాల్ రెడ్డి గోల్ మెడల్ స్టూడెంట్ ను అభినందిస్తూ ప్రోత్సహించారు. అనంతరం స్కూల్ సిబ్బంది స్టూడెంట్ ను అభినందించారు.

## వార్షిక సేఫ్టీ పోటీల్లో అవార్డు గెలుచుకున్న తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ మైన్



మల్హార్, సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : సింగరేణి కాలరీస్ అద్వర్యంలో నిర్వహించిన 55 వ సేఫ్టీ పోటీల్లో తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ మైన్ ప్రతిష్టాకరమైన 'బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్ ఇన్ ఓపెన్ కాస్ట్ మైన్స్ ' అవార్డు ను గెలుచుకొన్నది . 31 ఆగస్టు 2025 న మంచిర్యాల లో అత్యంత వైభవంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును డైరెక్టర్ జనరల్ అఫ్ మైన్స్ సేఫ్టీ ఉజ్వల్ తహా మరియు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ చేతుల మీదుగా మైన్ ఏజెంట్ జీవ కుమార్ ,మైన్ మేనేజర్ జి శ్రీనివాస్ ,మైన్ సేఫ్టీ ఆఫీసర్ కే సురేష్ బాబు , జెన్కో ఎస్ఈ శ్రీనివాస్, మైన్ ఇంజనీర్ రాజు వర్క్ మాన్ ఇన్స్పెక్టర్ సదానందం మరియు రోడ్డ నరేష్ అందుకొన్నారు. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ,జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ .మూర్తి, జెన్ కో జనరల్ మేనేజర్ పీ మోహన్ రావ్, ఇంజనీర్ కిషన్ , సర్వే ఆఫీసర్ రవీందర్ , సరోత్తం, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు , మైన్ కార్మికులకు ,సూపర్ వైజర్ లకు ,అధికారులకు అభినందనలు తెలియచేశారు.



## ఈవీఎం గోదాంను సందర్శించిన కలెక్టర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షోమ్ తో కలిసి  జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి  రిజ్వాన్ బాషా షేక్, మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా  భద్రతా పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, అగ్ని నియంత్రణ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలైన వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేసి, పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.  కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ బి. భాస్కర్, బి.ఆర్.ఎస్. పార్టీ  ఆర్. రవి, బి.జె.పి  ఏ. విజయ భాస్కర్, టిడిపి పార్టీ అజయ్, బి.ఎస్.పీ పార్టీ చంద్రశేఖర్, ఆర్.డి.ఓ గోపిరామ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన

# వైద్య సేవలను అందించాలి

**ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన**

**రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

హనుమకొండ, సెప్టెంబర్ సు 02, మేజర్ న్యూస్ సూర్య: వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్  అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా  వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్



నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు  జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా  వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి

**మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్**

**చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,**

**పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్. పర్యటన**

వాజేడు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి



తెలుసుకున్నారు.  గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను  త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని,  ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు.అనంతరం చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.  కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిర్లక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20  ఇంటింటి సందర్శన




కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లులను ఇచ్చి, రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల కృష్ణ , ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు




మల్హర్, సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య :యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మల్హర్ రావు మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఉపందుకున్న నేపథ్యంలో యూరియా అవసరం పెరిగింది. యూరియా కోసం రాత్రింబవల్లు రైతులు పస్తులుండి తమ చెప్పులతో క్యూలైన్ లో రోజుల తరబడి ఉన్న దొరకని పరిస్థితి నెలకొంది. మంగళవారం తాడిచెర్ల పిఏసిఎస్ 20 టన్నులు 444 బస్తాలు రాగ , కొయ్యూరు రాజరాజేశ్వర ఫెర్టిలైజర్స్ ఎరువుల దుఖానానికి ఒక లోడ్ వచ్చినట్లు తెలుసుకున్న రైతులు వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ పహారా నడుమ ఒక్కో రైతుకు పట్టా పాస్ బుక్ పై కేవలం ఒక బస్తా మాత్రమే పంపిణీ చేశారు.తమకు సరిపడ యూరియాను అందించడం లేదని మండల రైతులు వాపోయారు. ప్రభుత్వ వెంటనే యూరియా కొరత తీర్చాలని ప్రభుత్వానికి రైతులు మొరపెట్టుకొంటున్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని రైతులందరికీ సరిపడా యూరియాను ప్రభుత్వం,

### జనసంద్రంగ మారిన తాడిచెర్ల పిఏసిఎస్ కార్యాలయ ఆవరణం

### రైతులు ఆందోళన చెందవద్దు యూరియా అందేలా చర్యలు తీసుకుంటాం

### పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో అందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మాదకద్రవ్యాలకు బలి కాకుండా ఉండాలి



నెక్కొండ సెప్టెంబర్ 2: మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టి వారిని కాపాడాలని నెక్కొండ తహసిల్దార్, రాజ్ కుమార్ ,ఎస్ఐ మహేందర్ అన్నారు. నెక్కొండ మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం స్నేహ సంఘాల మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.మండల సమాఖ్య కార్యదర్శి రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగిన సమావేశంలో కిశోర బాలికల సమస్యలు,వారి అవసరాలు, కిషోర్ బాలికల సమావేశాలలో వివిధ ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. మాదాజూకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గారు, డి పి ఎం అనిల్ కుమార్, ఎంఈఓ రవికుమార్ , ఏపిఎంలు కిరణ్ కుమార్, ఎంపీ ఓ దయాకర్ , ఏపీఓ జాకబ్ , రాజు, మెడికల్ ఆఫీసర్ మౌనిక గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హేమలత, భాగ్య, నజ్మా బేగం, సీసీలు, వివోఏలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి



మల్హర్, సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా ప్రదాన కార్యదర్శి దుబాసి పార్వతి ఆరోపించారు. మంగళవారం కొయ్యూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడిన రైతులకు సరిపడా దొరకలేని పరిస్థితి నెలకొందన్నారు. ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టిందని అయిన వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదన్నారు. ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారని తెలిపారు. మళ్లీ లారీ వస్తుందని చిట్టీలు ఇచ్చిన ఈ లారీ రావడానికి వారం పడతదో పది రోజులు పడుతుందో అని రైతుల నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా అందించడంలో భూపాలపల్లి జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే కాటారం డివిజన్ ప్రాంత రైతులకు సకాలంలో యూరియా లారీలు వచ్చే విధంగా చర్యలు తీసుకొని మిగిలిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులను యూరియా కొరతతో ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి

మల్హర్, సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య :రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మలహర్ రావు మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తలు నాయకులు, కష్టపడి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో మండల పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేసీఆర్ సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, తాడిచెర్ల మాజీ ఎంపీటీసీ రావుల కల్పన – మొగిలి, మాజీ కో ఆప్షన్ అయుబ్ ఖాన్, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ ,ఎస్టీ చైర్మన్

తాడ్వాయి సెప్టెంబర్ 02మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మలను మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటేష్, అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా వారికి పూజారులు దేవాదాయశాఖ అధికారులు డోలు, సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన సమ్మక్క సారలమ్మ లకు పసుపు,కుంకుమ సీరె,సారే, పూలు,పండ్లు గాజులు సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం దేవాదాయశాఖ అధికారులతో శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెంబర్స్ కుసరం నీలాదేవి,రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మినారాయణ,జిల్లా శంకర్ ,రేనికుంట్ల ప్రవీన్, డిప్యూటీతహసీల్దార్ సురేష్ బాబు, దేవాలయ పర్యవేక్షకులు అద్దంకి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా..

సిబిఐ విచారణ..!

కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం

గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు

మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర

బీడు భూములను సస్యశ్యామలం చేసిన

ఘనత కేసీఆర్ దే

రైతులకు సకాలంలో యూరియా అందించాలి

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ

ఇంచార్జి బడే నాగజ్యోతి ద్వజం



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్): కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు



మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ఎల్ బిసి టన్నెల్ కుప్పకూలినప్పుడు సుంకిసాలలో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు. ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పరిరక్షించుకోవడం

# ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా సహాయ భూగర్భ జల విజ్ఞాన వేత్త కృష్ణ కాంత్

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) : భూగర్భ జలాలను పరిరక్షించుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సహాయ భూగర్భ జిల్లా విజ్ఞాన వేత్త కే కృష్ణకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్యప్రతినితో ఆయన మాట్లాడారు. 2023 మే 27న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 15 జారీ చేసిందని, ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమర్షియల్ కాంప్లెక్స్ ల యజమానులు తప్పకుండా రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్, పెట్రోల్ బంకులు, ప్రైవేటు పాఠశాలలు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ, ప్రభుత్వ సెక్టార్లకు మినహాయింపు ఇవ్వగా ప్రైవేటు భాగస్వామితో నడిచే వ్యాపార సంస్థలు, కమర్షియల్ కాంప్లెక్స్లు తప్పకుండా ఈ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. భూగర్భ జల జిల్లా అధికారి డాక్టర్ జి దీపారెడ్డి



ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తాము ఇప్పటికే పలు వ్యాపార సముదాయాలను గుర్తించి నోటీసులు అందజేశామని, సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి




కాటారం, సెప్టెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: విఘ్నాలను లను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ సర్పంచులు తెప్పెలా దేవేందర్ రెడ్డి, అయిలీనేని నవీన్ రావు అన్నారు. మంగళవారం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో బూడిది పల్లి ఎస్సి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజలు పాల్గొన్నారు. గణపతి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు మతాలకు కులాలకు అతీతంగా నిర్వహించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేటట్లు వినాయకుడు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్, బద్రి శ్రీనివాస్, యువ సైన్యం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కై అన్నదాతల అరిగోసలు



### రైతులకు సరిపడా యూరియా
### అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
### యూరియా కోసం రైతుల ఆందోళన
### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్





టేకుమట్ల సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాకాలం సీజన్లో యూరియా కోసం రైతులు అష్ట కష్టాలతో అరిగోస పడుతున్నారని, టేకుమట్ల మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, ప్రస్తుత పరిస్థితులలో యూరియా అవసరం పెరిగింది. రైతులకు సరిపడా యూరియాను అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో రైతు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం చిట్టీలు తీసుకున్న లైన్లో నిలబడిన రైతులకు సరిపడా యూరియా అందించలేదని, ఈ యూరియా రావడానికి గత వారం రోజుల నుంచి సమయం పట్టిందని, మళ్లీ యూరియా లోడు రావాలంటే మరో పది నుంచి పదిహేను రోజులు పడుతుందని వచ్చిన యూరియా సగం మంది రైతులకు కూడా సరిపడలేదని సరిపడా యూరియా నిల్వలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా ఉన్న రైతులు మండల కేంద్రంలో ఆందోళనకు దిగారని మారేపల్లి మల్లేష్ అన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంకు 400 బస్తాలు యూరియా వచ్చిందని, రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలని తెలంగాణలో అన్నదాతలను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, సరిపడా యూరియా సరఫరా చేయకపోతే రైతుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, ఆకునూరు జగన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

### గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోల బహూకరణ

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్): ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ





విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని, ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాంరెడ్డి, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి రవీందర్, లయన్ జగన్, లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పరకాల ఆవోపా ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన

## విద్యార్థులకు గోల్ మెడల్స్ బహుకరణ

### పేద ఆర్య వైశ్య విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ



పరకాల, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: పరకాల అవోపా ఆధ్వర్యంలో పరకాల మండల స్థాయిలో ఎస్ఎస్ సి , ఇంటర్, డిగ్రి వివిధ కేటగిరిలో అత్యధిక మార్కులు పొందిన 15 మంది విద్యార్థులకు, ఐఐటి సాధించిన



విద్యార్థికి గోల్ మెడల్స్ బహుకరించి సత్కరించా రు. అదేవిధంగా పరకాల మండలంలోని పేద ఆర్య వైశ్య 15 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ చేశారు. గణ పతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించాన కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు ఎల్లంకి బిక్షపతి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆవోపా ప్రధాన కార్యదర్శి ఆకినపల్లి విద్యాసాగర్ , ఆర్థిక కార్యదర్శి కటకం రాజు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకన్న, వరంగల్ ఆర్య వైశ్య మహా సభ ఆర్థిక కార్యదర్శి శ్రీరామ్ రవీందర్, ఆవోపా కార్యదర్శులు ఎర్రం జగదీశ్వర్, పులమాటి కిరణ్ , పాత రఘు,అవోపా సభ్యులు, ఆర్య వైశ్య యువజన సంఘం నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , పుర ప్రముఖులు వైశ్యులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి వేడుకల్లో మహా అన్నదానం



కాటారం, సెప్టెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండలం దామరకుంట గ్రామంలోనీ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం కోడెల వెంకటరామయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాసాని శంకర మల్లయ్య, రామ్ శెట్టి చంద్రయ్య, కాయిత విట్టల్, శ్యాంసుందర్, బొమ్మరాజు, అయిత వీరారెడ్డి, రాజు, పెంట మధు, పెంట తిరుపతి , సురేష్, బాసాని తిరుపతి, సతీష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ...

# కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా



### బిఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కుట్రలు

### జాతీయ రహదారిపై బిఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో

తాడ్వాయి సెప్టెంబర్ 02మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రైతాంగానికి బీడు భూములను సస్యశ్యామలం చేసినందుకే కాళేశ్వరం ప్రాజెక్టుపైసిబిఐ విచారణ చేపట్టిందని మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు.ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు.వారు మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణపై చంద్రబాబు,మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు.కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మోహన్ రావు,న్యా శెట్టి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్,సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధనక నర్సింగరావు, కొండూరి నరేష్,మాజీ సర్పంచ్, శ్రీధర్,శివరాజ్, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, శేషగిరి, రాజేందర్,రఫిక్, రాజబాబు,తదితరులు పాల్గొన్నారు.



### నానో యూరియా వాడకంపై

### అవగాహన పెంచుకోవాలి ఏఓ పూర్ణిమ

కాటారం, సెప్టెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కాటారం మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ అన్నారు. మంగళవారం కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనీ శ్రీ రాజరాజేశ్వర ఫెర్టిలైజర్ షాప్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పూర్ణిమ మాట్లాడుతూ నానో యూరియా పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, దిగుబడి పెరుగుతుందన్నారు. మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలు పండించడానికి నానో యూరియా దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం పిఎసిఎస్, ధన్వాడ గ్రామంలోని భగవాన్ ట్రేడర్స్ దుకాణంలో పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియాను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్, ఏ ఈ ఓ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎద్దు వ్యవసాయం వదిలేసి యూరియా కోసం రైతన్నల బాధలు

### తెల్లవారక ముందే యూరియా కోసం

### సొసైటీల ముందు బారులు తీరిన రైతులు

### యూరియా దొరకకపోవడంతో జాతీయ

### రహదారిపై రైతులు ఆందోళన

రాయపర్తి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు ఎప్పుడూ బాధలే బాధలు వ్యవసాయం కోసం తమ రక్తాన్ని చెమట రూపంలో మార్చి పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు ఎప్పుడు బాధలే రైతులు ఎప్పుడు కష్టాన్ని నమ్ముకుని వ్యవసాయం చేస్తూ ఉంటారు అయితే ఆ రైతులకు సరైన వర్షాలు లేకపోయినా ప్రకృతి విపత్తులు సంభవించిన నష్టపోయేది రైతులే అయినా కూడా ఆ రైతులు ఎంతో శ్రమ కోర్చి మళ్ళీ వ్యవసాయం చేస్తూ ఉంటారు





అయితే ఈసారి రైతులకు మరో కష్టం వచ్చి పడింది ఎంతో కష్టపడి సాగు చేసుకుంటున్న పంటలను కాపాడుకునేందుకు యూరియా దొరకడం లేదు రైతులు ఎద్దు వ్యవసాయం వదిలేసి సొసైటీ ఆఫీసుల ముందు తెల్లవారకముందే వచ్చి తిండి తిప్పలు లేక గంటల తరబడి నిలబడిన కూడా ఒక యూరియా బస్తా కూడా దొరకడం లేదు దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ యూరియా దొరుకుతుందా దొరకదా మా పంటల పరిస్థితి ఏమి కావాలి అని రైతులు ఆందోళన చెందుతూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులు ఆందోళన చేసిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని చోటుచేసుకుంది పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో యూరియా బస్తాల కోసం తెల్లవారకముందే రైతులు వేల సంఖ్యలో వచ్చి బార్లు తీరారు అయితే అంత మంది రైతులకు సరిపడ యూరియా బస్తాలు లేకపోవడంతో చేసేది ఏమీ లేక పిఎసిఎస్ వ్యవసాయ శాఖ అధికారులు కొంతమందికి టోకెన్లు ఇచ్చి మరుసటి రోజు యూరియా బస్తాలు అందిస్తామని తెలిపారు అయితే టోకెన్లు రాని రైతులు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు దీంతో రాకపోకలు స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రాజేందర్ రైతులను సముదాయించి అందరికీ టోకెన్లు అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు ఇప్పటికైనా రైతులందరికీ సరిపడ యూరియా అందించాలని మండల రైతులు డిమాండ్ చేశారు

# భక్తిశ్రద్ధలతో మహిళల కుంకుమార్చన



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02 ) :-** జనగామ ప్రెస్టన్ కాలనీ లోని శ్రీ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుక్కుమార్చన పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించినారు. కార్యక్రమం లో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆది పూజ్యుడు గణపతికి ఇష్టమైన పూజా కార్యక్రమాలు నిర్వహించి అందులో భాగంగా కుంకుమార్చన జరిపించి రుచికరమైన ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యం అర్పించి తదనంతరం అన్న ప్రసాద వితరణ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యంగా కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయంగా జరిపినందుకు గాను కార్యక్రమం లో పాల్గొన్న మహిళల అందరికి ఉత్సవ కమిటీ వారు కృతజ్ఞతలు, మరియు అభినందనలు తెలిపారు

## వాసవి కాలనీ మహిళల ప్రత్యేక పూజలు



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02 ):-** జనగామ పట్టణ కేంద్రంలో వాసవి కాలనీ లోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ మహా వైభవంగా నిర్వహించారు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తదనంతరం కాలనీ వాసులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నెరవేర్చినారు ఈ యొక్క కార్యక్రమాలు గత 12 సంవత్సరాల నుండి వాసవి కాలనీలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతున్నది. కార్యక్రమం లో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ గట్టు వెంకటేశ్వర్లు. తడక మల్ల ఈశ్వర్. గడ్డం సంతోష్. బైరగోని శ్రీనివాస్. రామన్న. రాసాల బాలరాజ్. బుస లింగం. కే చంద్రమోహన్. భాస్కర్. శ్రీధర్. అజయ్ కుమార్. వంగాల రాజేందర్. ఆంజనేయులు. టి రాంబాబు. రాజా నరసింహ రెడ్డి గట్టు అరుణ. తడకమళ్ళ శారద. పద్మ.సౌమ్య నిర్మల అంజన. సత్యలక్ష్మి అనుష. మాధురి. నాగరాణి.భారతి. ఉమా. హేమ. రజిత. మీనా. విజయ. శాంత కుమారి. మరియు వాసవి కాలనీలోని భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నిరసన



**గార్ల సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ ( సూర్య )** కాలేశ్వరం పై సిబిఐ విచారణ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ మాజీ ఎంపీటీసీ శీలంశెట్టిరమేష్ బూడిగ మురళి ఖదీర్ మీగడ శ్రీనివాస్ సలీం నరసింహ బాలాజీ సక్రు శంకర్ యాకుబ్ పాషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సామూహిక కుంకుమార్చన ఆధ్యాత్మిక శోభ

## శ్రీరాంనగర్ కాలనీలో వైభవంగా జరిగిన కుంకుమార్చనలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02):-** శ్రీ వినాయక నవరాత్రులను పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ వినాయక నవరాత్రి మండపం వద్ద మహిళామూర్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాలక్ష్మి దేవిని ఆరాధించారు.



ఈ కుంకుమార్చనల వలన సుఖసంతోషాలు, భోగభాగ్యాలు, సిరి సంపదలు కలుగుతాయని, దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మిక వేత్త మోహనకృష్ణ భార్గవ పాల్గొని మాట్లాడుతూ కుంకుమార్చనలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు. కేవలం నవరాత్రుల్లోనే కాదు మన జీవితంలో ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవృత్తి, సాంస్కృతిక జీవన విధానాలు మార్పు తీసుకురావాలని, కుటుంబ నిర్మాణం, పోషణలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. నిరంతర భగవత్ ఆరాధనలో చైతన్యం నిండుతుందని అన్నారు. కుటుంబ ప్రభోదన్, పంచ పరివర్తన్ వంటి అనేక విషయాలను తెలియజేసారు. అనంతరం మహాఅన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, స్వరూప,నాగమణి, శ్యామల, అలివేలు, శ్రీవాణి, కృష్ణవేణి, నిర్మల, మౌనిక, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు జనం జేజేలు

**కొడకండ్ల,సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య)** ఈరోజు కొడకండ్ల మండలకేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నీర్వాహించిన, సందర్భంగా మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్య మంత్రిగా పనిచేసినగొప్ప నాయకుడు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి, దారిద్ర రేఖకు దిగువున్న, గ్రామీణ ప్రజలకు ఆరోగ్యశ్రీ,ఉచిత108 అంబులెన్స్ సేవలు,గ్రామీణ మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, ఇందిరమ్మా గృహాలు నిరుపేద విద్యార్థులకు, ఫీజు రీయింబర్స్మెంట్ పథకం, చిన్న నీటిదార ప్రాజెక్టులు, వృద్ధులకు, 200,పెన్షన్ వికలాంగులకు 500 పెన్షన్, లాంటిఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో... గ్రామపార్టీఅధ్యక్షులు,మసురం రవిందర్ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి,మండల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీవర్ణ,మాజీ సర్పంచ్




పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, ఏఎంసీ డైరెక్టర్లు వి రమేష్, డి నాగరాజు, బి వెంకన్న. సీనియర్ నాయకులు వివిధ గ్రామ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని, చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్



నాయక్,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్,మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్,చెవ్వ వెంకన్న,సొసైటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ స్వామి నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, దారవత్ రాములు, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్ ,కుండే కుమారస్వామి,కంది నారాయణ రెడ్డి,తోట రాము,బాబు, సూరయ్య, సూఖ్య మురళి, యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్ పాల్గొన్నారు..

# మహానేత వైయస్సార్ కు ఘన నివాళి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య):** సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలి వారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని, వారు భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, లక్ష్మారెడ్డి, ఆదరి రవీందర్, ఎదులాపురం తిరుపతి, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, రాజు, మాడుగుల సంపత్, మురళి, శ్రావణ్ పూర్ణచందర్, మహేష్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

## - పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికుడ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య :** నడికుడ మండలంలో నార్లాపూర్ వరి కోల్ గ్రామంలో ఇవాళ మరణించిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నడికుడ మండలం వరికోలు గ్రామంలో ఇటీవలే మృతిచెందిన గుండెకారి జమున, దొగ్గెల శ్రావణ్ కుమార్(లెనిన్),దొగ్గెల కొమురయ్య,ఓరుగంటి లచ్చమ్మ, బయ్య తిరుపతి,చెక్క శంకరయ్య,చెక్క రాజమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య :** చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ మరియు 10వ తరగతికి చెందిన 47మంది విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ మెటీరియల్ ను ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉపయోగకరమైన సైన్స్ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించేలా ఇచ్చిన స్టడీ మెటీరియల్ ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని ,పుస్తక పఠనంతోనే విజయం సాధించవచ్చున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా, దేశానికి సేవ చేసే గొప్ప వ్యక్తులుగా ఎదగాలి" అని సూచించారు. ఇవ్వబడిన మెటీరియల్ ఉపయోగించుకొని రాబోయే పరీక్షలు అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా



**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతు.కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు.బడేభాయ్.. చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారు అన్నారు....కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అని....తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి... తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదని దుయ్య బట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదురుకునేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, మాది జెడ్పిక్ కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫీ,సొసైటీ చైర్మన్లు,మండల ఉపాధ్యక్షులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు, కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, కమిటీ నాయకులు,మండల నాయకులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మించాలని హైవే దిగ్బంధం



**నడి కూడ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య :** పరకాల-అంబాల-హన్మకొండ హైవే వెల్లంపల్లి క్రాస్ రోడ్డుపై మంగళవారం కౌకొండ గ్రామ అఖిలపక్షం శాంతియుత నిరసన ధర్నా చేపట్టింది. కౌకొండ గ్రామానికి మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం పనులను మధ్యలోనే ఆపి వేయడంతో ఈ నిరసనకు దిగారు. అఖిలపక్ష నాయకులు ఇనుగాల దిలీప్, తోట రాజయ్య, మేకల విష్ణు మాట్లాడుతూ "2023లో రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ, కంకర వేసిన దశ లోనే నిలిపివేశారు. అనేకసార్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని, జిల్లా కలెక్టర్‌ను కలసి వినతి పత్రాలు సమర్పించినా ఎవ్వరూ పట్టించుకోలేదు. దీనివల్ల గ్రామ ప్రజలు రోడ్డు ప్రమాదాలు, రోగాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. "వారం రోజుల్లో రోడ్డు పూర్తి చేయకపోతే గ్రామ ప్రజలందరం కలిసి రిలే నిరాహార దీక్ష చేపడతాం" అని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుక్క సూర్యం, మేకల కోమాల, గోల్కొండ నిఖిల్, ముక్కెర రాకేష్, విజయ్, శోభన్ రాజ్, అల్లే లింగయ్య, గోల్కొండ అభిలాష్, చుక్క రాజయ్య, జన్నారపు సాంబయ్య, చుక్క శంకర్, చుక్క బాలు, మేకల తేజ, గ్రామ ప్రముఖులు కోలేపాక రాజయ్య, ప్రభాస్, మేకల అజయ్, అఖిల్, బాలు, విరాట్, తేజ పాల్గొన్నారు.

# యూరియా దొరకక పంట నష్టాలు

- వరి పత్తి పంటలో కానరాని మొక్కల ఎదుగుదల
- పనులు మానుకొని పట్టణాలకు వెళ్లిన దొరకని యూరియా బస్తాలు
- కాంగ్రెస్ పై అగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**నడికుడ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అయినప్పటికీ రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. గత జులైలో పత్తి పంట సాగు చేసి పత్తి చేలు ఖాతా పూత దశలో ఉన్న సమయంలో రైతులు విరివిగా యూరియాను పత్తి చేనుకు వేస్తారు. దాంతో పత్తి పంట లోని పూత దశలో ఉన్నప్పుడు యూరియా వేయడంతో పూత గట్టిగా ఉండడమే కాకుండా చీడపీడలను పురుగులను ఎదురుకొని బలంగా వస్తుంది. వీడియోతోపాటు ఇతర కాంప్లెక్స్ పెరుగుదలను వాడుకోవడం మూలంగా మొక్కల ఎదుగుదల తో పాటు రైతుకు ఆశించిన స్థాయిలో పత్తి పంట వస్తుంది. వరి నాట్లు వేసుకుని నెలరోజులై మొదటి కలుపు తీసిన అనంతరం కాంప్లెక్స్ తో పాటు యూరియా రైతులు వాడుతుంటారు. దాంతో వరి కంకులు బలంగా వచ్చి పంట ఏపుగా పండుతుంది. అయితే ఈ క్రమంలో యూరియా బస్తాలు దొరకకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నారు. నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలోని ప్రాథమిక సహకార సంఘాల ఆగ్రోస్ సేవ కేంద్రాలు ఇతర ఎరువులు పురుగు మందుల వ్యాపారస్తుల వద్దకు యూరియా కోసం వెళ్లగా క్యూలైన్లు భారీగా ఉన్నప్పటికీ ఆ లైన్లో వేచి చూసి తమ వంతు వచ్చేసరికి కేవలం ఒక బస్తా మాత్రమే సరఫరా చేయడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని ఆగ్రో సేవా కేంద్రాలు ఇతర వ్యాపార వర్గాలు 270 రూపాయలకు ఇవ్వవలసిన యూరియా 350 రూపాయలు అమ్మకాలు సాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా తమకు యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సందట్లో సడే మీయల పరపతి ఉన్న రాజకీయ నేతలు తమ పలుకుబడిని ఉపయోగించుకొని యూరియా బస్తాలను ఎక్కడో ఒకచోట సంపాదించుకొని పంటలు కాపాడుకొంటుండగా చిన్న సన్న కారు రైతులు మాత్రం యూరియా బస్తాల కోసం నాన అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. పంపిణీ కేంద్రాల వద్ద సమస్యలు ఏర్పడడంతో వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసులు సైతం పంపిణీలో పాలుపంచుకుంటున్నారు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు తమ పంటల ఎదుగుదలకు అవసరమైన యూరియా బస్తాల కోసం కొందరు ప్రజా ప్రతినిధులను అధికార పార్టీ నేతలను యూరియా ఇప్పించవలసిందిగా వేడుకోవడం కనిపిస్తుంది. ఒకవైపు ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు యూరియా పంపిణీలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడడం లేదని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంటుందని చేస్తున్న ప్రకటనలు గ్రామీణ స్థాయిలోకి వచ్చేసరికి పలు విమర్శలకు తావిస్తుంది. గత కొద్దిరోజుల సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం నేపథ్యంలో రైతులు అనుభవిస్తున్న యూరియా కొరత సమస్య ప్రభుత్వంపై వ్యతిరేకంగా మారినట్లు పలువురు రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో అధిక శాతం వ్యవసాయం చేసే రైతులపై ఆధారపడి ఉన్న వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు సైతం కష్టాలను తెచ్చి పెట్టాను నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులకు అవసరమైన యూరియా గ్రామస్థాయిలో సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

**యూరియా పై టీఆర్ఎస్ పోరుబాట**

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నడికుడ మండలం తో పాటు ఇతర ప్రాంతాల్లో టిఆర్ఎస్ పార్టీ పరకాల మాజీ ఎమ్మెల్యే చర్ల ధర్మారెడ్డి గ్రామాల పర్యటనలు చేపడుతున్నారు. అందులో భాగంగా రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేయడంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు విఫలం చెందారని ప్రచారం నిర్వహిస్తూనే రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బుద్ధి చెప్పాలని పిలుపునివ్వడం రైతులలో ఆలోచనకు గురిచేస్తుంది.




# లయ వాయిద్యంలో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి అంజి



**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జెఎస్ఎమ్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవం పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంద అంజి లయవాయిద్యం (డప్పు వాయిద్యం )లో ద్వితీయ బహుమతి సాధించినట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. మండలంలో ప్రథమ స్థానం పొంది వరంగల్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన అంజి ని మరియు గైడ్ టీచర్ గా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ వరంగల్ జిల్లా స్థాయి కళా ఉత్సవం పోటీలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఏఎంఓ సుజన్ తేజ, కార్యక్రమ నిర్వాహకులు సిహెచ్ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు మెమెంటో అందుకున్నట్లు తెలిపారు. ఉప్పరపల్లి విద్యార్థులు విద్యతో పాటు కళా రంగంలో కూడా విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె. సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, సిహెచ్ మాధవి, జి సుందర్, కె.మాధవి,వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయం వద్ద మహా అన్నప్రసాదం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 02):-** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. మంగళవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు, ఎల్లమల్ల సుధాకర్ వారి దంపతులు, కొండ వీరేశం వారి దంపతులు,అలబోయిన సంతోష్ వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , మంచి కట్ల రాజేష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , గోగికర్ బాలాజీ,సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ రామకృష్ణ, పాల్గొన్నారు,

# నల్లబెల్లి లో బిఆర్ఎస్ పార్టీ ధర్నా, రాస్తారోకో



**నల్లబెల్లి , సెప్టెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య :** కాలేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి ఎన్ హెచ్ 365 రోడ్డుపై రాస్తారోకో, ధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోత్ సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ ,పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా ,క్లస్టర్ బాధ్యులు మామిళ్ళ మోహన్ రెడ్డి , ఎంపీటీసీ జన్ను జయరావు సామల దేవేందర్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం అన్ని గ్రామాల గ్రామ అధ్యక్షుడు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ యూత్ నాయకులు పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు, మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 2.** బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించినట్లు మంగళవారం తెలిపారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రాష్ట్రనికి,రైతులకు ఎన్నో సేవలందించిన గొప్ప మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకం,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్,రైతు రుణమాఫీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఎస్సార్ అడుగు జడల్లో నడిచారని అన్నారు.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళన



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 2.** బిఆర్ఎస్ పార్టీ పై రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి ప్రవేశపెట్టిందని కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో మంగళవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డులో పార్టీ నాయకులు,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, నాయకులు, బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం పైన కుట్రలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతయిగా మూసేసి నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు రేవంత్ కుట్రులు చేస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆరోపించారు.బీజేపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలను సమర్ధంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఇది కేసీఆర్‌పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరులియిచి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగమేనని పేర్కొన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని అన్నారు. నిన్నటి దాకా సీబీఐకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంగోతు బిందు,గంగుల సత్యనారాయణ,ఆంగోత్ శ్రీకాంత్,ఏనుగుల ఐలయ్య, భానోత్ శ్రీను నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,జరుపుల శ్రీను, రామకోటి, నీలారపు సంపత్, కీర్తీ ఉదయ్, వీరభద్రం,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూరియా కోసం వేలాదిగా రైతులు



**మరిపెడ,సెప్టెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య):** అధికారుల హామీతో రాస్తారోకో విరమించిన రైతులు మంగళవారం తెల్లవారుజాము నుంచే వేలాదిగా మరిపెడ మండల కేంద్రంలోని సోసైటీ ఎదురుగా క్యూ కట్టారు.ముందస్తుగానే వ్యవసాయ అధికారులు సొసైటీ కేంద్రంలో గ్రామాల వారీగా 10కౌంటర్లు ఏర్పాటు చేశారు.కాగా మండలంలో 1600బస్తాలు అందుబాటులో ఉండగా, ఉదయం నుంచి 5వేలకు పైగా రైతులు రావటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.భారీ సంఖ్యలో రైతులు రాగా వారి వాహనాలు జాతీయ రహదారి 365పై కి.మీ మేర నిలిపారు.సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో సొసైటీ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.అయితే ఇప్పటి వరకు మండలంలో రైతులకు 28వేల బస్తాలు అందించినట్లు వ్యవసాయ అధికారి వీరాసింగ్ తెలిపారు.

# ఘనంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

## - పాలకుర్తి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నివాళులు



**పాలకుర్తి సెప్టెంబర్ 02మేజర్ న్యూస్ (సూర్య)** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా ప్రియతమా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మరియు తీగారం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమార్ స్వామి ల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి ఆయనను స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేత వైఎస్సార్, రైతు బంధు, పేదల పాలిట దేవుడు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన కోట్లాది ప్రజల జీవితాలను మార్చారు. అలాంటి ప్రజానాయకుడిని స్మరించుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు వైఎస్సార్ అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివి. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల కోసం కృషి చేస్తామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్, గడ్డం యాక సోమయ్య,బీసీ సెల్ అధ్యక్షులు బైకని ఐలేష్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, నియోజకవర్గ యువజన నాయకులు గోనె మహేందర్ రెడ్డి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యకాంతరావు, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,పార్టీ పాలకుర్తి గ్రామ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, బేతి కుమార్, మార్కెట్ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, బానోత్ రమేష్ నాయక్, పెనుగొండ రమేష్,పన్నీరు వెంకన్న, ఎండీ మదర్,ఎండీ సలీమ్, నీరేటి చంద్రయ్య, సలేంద్ర సంపత్, గడ్డం బాబు,మంగ శోభన్ బాబు,మోలుగురి యాకయ్య, కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 2:** ఎన్నికల ముందు యిచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని మంగళవారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత పథకాలుహామిలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడం తప్పా ఏ ఒక్కటి అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.దేశానికి రైతే రాజు అని పాలకులు చెప్పడమే తప్ప రైతులకు సకాలంలో యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి రావలసిన ఎరువులు రావడంలేదని ప్రచారం చేయడం తప్ప ముందు జాగ్రత్త చర్యగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో యూరియా అందించడం కోసం తగిన చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయి ంచకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నా,ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా, వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చ రించారు.అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నాగేశ్వరావు, ఊకె పద్మ, తుడుం వీరభద్రం, రామగిరి బిక్షం,తోకల వెంకన్న,నేతకాని రాకేష్, ఏపూరి వీరభద్రం, రామచంద్రుల మురళి, నరసింహ, చింతవెంకన్న, తిరుమలేష్, సోమక్క, నాగేశ్వరరావు, దేశెట్టి రవి,ఐలయ్య, శేషు,మహేష్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రొగ్రాం ఆఫీసర్ డా. నాగేశ్వర్ రావు

**మరిపెడ,సెప్టెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య):** సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని, అదేవిదంగా ప్రతి మంగళవారం,శు క్రవారం నాడు డ్రై డే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. గుగులోతు రవి నాయక్ ఆధ్వర్యంలో రోజు జరిగే కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని,తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పం పాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్‌స్వామి, సిరి, సాయిశ్రీ, ఝాన్సీ,ఉపేంద్ర, సతీష్,సౌజన్య,అఖిల, తరణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల,పీహెచ్ఎన్వో మంగమ్మ, సూపర్ వైజర్ కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి, మాధవి,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తా రోకో..
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేస్తుందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో బిఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మండల సురేందర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ లేనిపోని అబాండాలు మోపి కేసును సిబిఐకి అప్పగించిందన్నారు.ప్రాజెక్టు ద్వారా వేలాది మంది రైతులకు, ప్రజలకు మేలు జరిగిందన్నారు. బీటలు వారిన భూములలో సస్యశ్యామలం చేస్తే కాంగ్రెస్ ఓర్వలేకపోతుందని విమర్శించారు. కేసీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీళ్లు అందించిందని, కాంగ్రెస్ పార్టీ ఘోష్ కమిషన్ల పేరిట ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యూరియా, రైతు భరోసా, బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎన్నడూ యూరియా కోసం గోస పడలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ఇరవై నెలల పాలనలో అరిగోస పడుతున్నారని ఆవేదన చెందారు. నాటి సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పోలీస్ పహారా మధ్యన పంపిణీ చేసే రోజులు వచ్చాయని వాపోయారు. ఒక్క బస్తా కోసం నిద్రాహారాలు మాని పడిగాపులు పడుతున్నారని, సాగు పనులన్నీ వదులుకొని తిరుగుతున్నారని ఆవేదన చెందారు. ఇంత చేసినా దొరకడం లేదని, దొరికినా ఒక్క బస్తా ఏమూలకూ సరిపోలేని పరిస్థితి ఉందన్నారు.

# ఆధ్యాత్మికతతో దైవ చింతన

- ఆది దేవుడి ఆశీస్సులతో శుభాలు కలగాలి
- మరిపెడ ఎస్ హెచ్ వో బొలగాని సతీష్



**మరిపెడ,సెప్టెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య):** ఆధ్యాత్మికతతో దైవ చింతన ప్రాప్తిస్తుందని,ముక్కోటి దేవుళ్లలో ఆది దేవుడిగా పిలువబడే లంబోదరుడి ఆశీస్సులతో మరిపెడ మండల వ్యాప్తంగా ప్రజలకు శుభాలు కలగాలని మరిపెడ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో బొలగాని సతీష్ కుమార్ అన్నారు.మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీలోని 7వ వార్డులో ఆర్ఎస్ ప్లాజా గణేష్ కమిటీ,రేసు సునీతా సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో హాజరై అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో వినాయకుడి సేవలు చేసిన గణేష్ కమిటీ నిర్వాహకులకు, లంబోదరుడికి విశేష పూజలు చేసిన ఈ ప్రాంత ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు.తొలుత ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజశేఖరన్నా.. మిమ్మల్ని మరువలేం..

- దివంగత నేత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా నివాళులు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

**దేవరుప్పుల సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య):** భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎంతోమంది పేద ప్రజల గుండెచప్పుడు అయ్యాడని, రైతులు, విద్యార్థులు, ఉద్యోగుల గుండెల్లో ఆయన చిరస్మరణీయుడు అయ్యాడని కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని, మారుమూల గ్రామాలలో కూడా ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ మొదలు జలయజ్ఞం వరకూ నిరంతరం రైతుల కోసం తపిస్తూ.. దండగన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత ఆయనదే. పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన మహానేత వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ బీసి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఓడపల్లి రవి, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ బానోతు రామచంద్రు నాయక్ ఉప్పల ఉప్పలయ్య, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్, సంపత్, పార్టీ ముఖ్య కార్యకర్తలు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జులు పాల్గొన్నారు.



# సొసైటిలో సభ్యత్వం ఉన్న ఆదివాసీ గిరిజన రైతులను మోసంచేస్తున్న ప్రభుత్వం

- తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర



**కొత్తగూడ సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ (సూర్య):** కొత్తగూడ మండలం లోని పోగుళ్లపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లో సభ్యత్వం ఉన్న ఆదివాసీ గిరిజన రైతులకు కాకుండా యూరియాని వారికీ అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు ఆదివాసీ గిరిజన రైతులను మోసం చేస్తుందనీ తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్,దొర ఆవేదన వ్యక్తం చేశారు.పూర్తిగా ఏజెన్సీ మండలం అయిన కొత్తగూడ లో ఏజెన్సీ చట్టాలు అమలులో ఉంటాయి చట్టలకు లోబడి మాత్రమే సొసైటీ లో రైతులకు సభ్యత్వం ఉంటుంది.ఏజెన్సీ లో ఉండే రైతులు ఎక్కువగా మొక్క జొన్న పంట పై ఆధార పడి అది కూడా సంవత్సర కాలం లో ఒకే పంట మీద ఆధారపడిజీవిస్తుంటారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరి నీ పక్కన పెట్టి రైతులకు సరిపడా యూరియా నీ అందించాలని గత కొన్ని రోజులుగా సమయానికి యూరియా దొరకక సొసైటీ వద్దరైతులు,మహిళలు,వృద్దులు యూరియా కోసం చాలా ఇబ్బందిలుఎదురుకుంటున్నారనీ జిల్లా కలెక్టర్ స్పందించి కొత్తగూడ మండలానికి సరిపడ యూరియా ను అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పగిడిపాల అంజనేయులుకు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం ప్రధానం

**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి చెందిన పగిడిపాల అంజనేయులును తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం ప్రధానం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ 2023 కీర్తి పురస్కారాన్నీ(జీవిత చరిత్ర విభాగం) మంగళ వారం హైదారాబాద్ తెలుగు యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ఎన్.నిత్యానందరావు చేతుల మీదుగా ఆంజనేయులు అందుకున్నారు. జీవిత చరిత్ర విభాగంలో అంజనేయులు "అలలెత్తిన కలల ప్రపంచం" పేరుతో మలేసియా తెలుగు సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ అచ్చయ్య కుమార్ రావు జీవిత చరిత్రను వ్రాసారు. "స్మరణ" మలేసియా లోని తెలుగు అడ్వకేట్ అప్పా రావు చరిత్ర, "ఉదయ రాగం" హైదరాబాద్ తో ప్రముఖుల జ్ఞాపకాలు, "రెప్ప వాల్చని కాలం" ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి కోవిడ్ అనుభవాలు ఆయన వ్రాసిన ఇతర గ్రంథాలు. మలేసియా తెలుగు వారి మీద పరిశోధనాత్మక వ్యాసాలు, సామాజిక అంశాల మీద విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాసారు. అంజనేయులు ప్రస్తుతం హైదరాబాద్ లో పత్రికా రంగంలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా అంజనేయులును సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, కాంగ్రెస్ ఓ బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులి గణేష్, బహుజన కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు గుమ్మడిరాజు సాంబయ్య తదితరులు అభినందనలు తెలిపారు.



# పోలీస్ బందోబస్తీతో యూరియా పంపిణీ

## - భారీగా తరలివచ్చిన మహిళా రైతులు
## - యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులు



**ఆత్మకూరు సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో మంగళవారం రోజున స్థానిక పోలీసుల మధ్య యూరియా పంపిణీ చేశారు, పెంచికలపేట, పి ఏ సి ఎస్ పరిధిలోని గ్రామాలైన పెంచికలపేట ,నీరుకుళ్ళ ,కా మారం ,హౌస్ బజ్గూర్ ,కటాక్షపూర్ ,గ్రామాల రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పంట పొలాలలో యూరియా వేసే సమయం దాటు చుండడంతో రైతులు నష్ట పోతున్నామని పంటలు పండక పోతే పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ఎంతో నష్టపోయి అప్పుల పాలు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం రైతుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని పంటలకు వేసుకునే యూరియాను తెప్పించి సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు పెంచికలపేట పి ఏ సి ఎస్ గోదాం కు 400 బస్తాలు వ స్తే రైతులు సుమారుగా 600 కు పైగా క్యూ లైన్ లో వేచి ఉన్నారు ఉదయం 3 గంటల నుండి వేచి చూసిన రైతులకు కూడా యూరియా అంద లేక పోయింది రైతులందరూ ఒకేసారి రావడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది ఆత్మకూర్ సిఐ ఆర్ .సంతోష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది 9లేకుండా క్యూ లైన్ లో వచ్చిన రైతులకు యూరియా బస్తాలు ఇప్పించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన సిబ్బందితో అక్కడే వేచి ఉండి రైతులందరికీ యూరియా బస్తాలు తీసుక పోయే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా రైతులకు అవసరమయే ఎరువులను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు తీర్చాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.



# పాలకుర్తి మండలంలో
# యూరియా కొరతతో రైతుల గోస

## - వాహనం ఆపి తమ బాధలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి వెళ్ళబుచుకున్న రైతులు
## - వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** రైతుల గోస విని వెంటనే మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు.పాలకుర్తి మండలం కేంద్రంలో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి జనగామ కలెక్టర్ కి,సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు.ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని,కెసిఆర్ హయాంలో రాజులుగా రైతులు బ్రతికారని ఆయన అన్నారు.ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుందని,ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిందని ఆయన అన్నారు.ఆనాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, నాయకులు జరుపుల బాలు నాయక్, కడుదుల కర్ణాకర్ రెడ్డి ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారిణి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారిణి అనసూయ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బోధన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పై ఆరా తీశారు. టాయిలెట్స్, త్రాగునీరు వసతులు, పాఠశాల విద్యార్థుల హాజరు పట్టిక తదితర వివరాలను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

# గణపతి మండపం వద్ద అన్నప్రసాద వితరణ



**కన్నాయిగూడెం, సెప్టెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య )** కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకొని భక్తి శ్రద్దలతో దూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించిన అనంతరం మంగళవారం రోజున వాసంపెల్లి నిశాంత్ దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాజేష్, నరేందర్, నితిన్, రాకేష్, ప్రశాంత్, జలెందర్, రాంచరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు,

# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

## - దాతల సహాయం మరువలేనిది: అబ్బు సతీష్




**కన్నాయిగూడెం, సెప్టెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య)** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవుల గ్రామంకు చెందిన చెన్నూరు స్వరూప గత 2 నెలల నుండి గొంతు నొప్పి తో బాధపడుతూ ఉండగా వారం రోజుల క్రితం హన్మకొండ కూరపాటి మల్టీస్పెషాలిటీ ప్రవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేపించారు. టెస్టులు చేసి గొంతులో గడ్డలు అయ్యాయని ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. ఆపరేషన్ అయిన తరువాత డిశార్జి చేయాలంటే హాస్పిటల్ లో 1లక్ష రూపాయలు కట్టవలసి వచ్చింది. స్వరూప భర్త సారయ్య రోజు వ్యవసాయ కూలీ పని చేస్తే గాని కుటుంబం గడవని పరిస్థితి. హాస్పిటల్ లో లక్ష రూపాయలు కట్టే స్థోమత లేకపోవడంతో దాతలు ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దీన స్థితిలో వేడుకున్నారు . దీంతో స్పందించిన ముప్పనపల్లి సహాయ నిధి చైర్మన్ అబ్బు సతీష్ దాతల సహాయం కోరడంతో మంగళవారం రోజున హాస్పిటల్లో ఉన్న స్వరూపను సహాయనిధి సభ్యులు పరామర్శించి 10వేల రూపాయలు వైద్య ఖర్చులకు అందించారు. ఈ కార్యక్రమం లో సహాయ నిది సభ్యులు యం. డి ఫైజోద్దీన్,కొయ్యల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అస్తిత్వంపై దాడి

- కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి
- మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసి పుస్కూరి శ్రీనివాస్ రావు
- పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బారి ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ యస్ శ్రేణులు



**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య):** సిబిఐ విచారణ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం చేస్తున్నారని,గోదావరి జలాలను మొత్తంగా ఆంధ్రకు తరలించుకునేందుకు బాబు,మోడీలతో కలిసి రేవంత్ కుట్ర చేస్తున్నారని బి.ఆర్. యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,పాలకుర్తి మాజీ జడ్పీటీసి పుస్కూరి శ్రీనివాస్ రావు లు అన్నారు.కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బారి ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర దర్యాప్తు సంస్థల పై కాంగ్రెస్ అగ్రనాయకత్వంది ఒక తీరు–ఆ పార్టీ సిఎంది మరొక తీరు,రేవంత్ మీద ఈగవాలకుండా బీజేపీ ప్రభుత్వం కాపాడుతుంది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడగ్గానే సిబిఐ విచారణకు రేవంత్ ఒప్పుకున్నాడని వారన్నారు.కాళేశ్వరం విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు,మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు.కాంగ్రెస్ అంటేనే మోసమని,ఇలాంటి అసమర్ధ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోందని అన్నారు.రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి.?కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగమని,కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని,కాళేశ్వరాన్ని సిబిఐకి



అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అని వారు ఆరోపించారు.అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే - ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుందని,కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలని వారు అన్నారు.మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?అసెంబ్లీలో మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పచెప్పారు.!ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అని,ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం అని వారు అన్నారు.తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం..ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది.నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,మాజీ సొసైటీ బ్యాంకు చైర్మన్ కటారి పాపారావు,మాజీ మండల ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షుడు మాటూరి యాకయ్య,మండల పార్టీ రైతు కోర్డినేటర్ దార శంకరయ్య,వల్మిడి సర్పంచ్ కత్తి సైదులు,మండల నాయకులు బానోత్ మహేందర్ నాయక్,లాకావత్ వెంకట్నాయక్,దొంతమళ్ళ గణేష్,బానోత్ సురేష్ నాయక్,పోశాల పవన్,గుండెబోయిన శ్రీకాంత్, దీండిగలవెంకన్న,కమ్మగాని వెంకటేశ్వర్లు,కోలా నారాయణ,గాదేపాక శ్రీనివాస్,మామిండ్ల శోభన్ బాబు,నక్క నాగయ్య,బెజడి సురేష్,ఇంతలా కృష్ణమూర్తి,పొన్నం యాకయ్య,జోగు గోపి, గర్వందుల మల్లేష్,జిట్టబోయిన కొంరెల్లి,గడ్డం హరి,ఉప్పల సాయి,ఎండీ రాజ్ మహమ్మద్, ఎండీ యాకుబ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్,సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాస్తా రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):** నిషేధిత పొగాకు ఉత్పత్తులను ముల్కనూర్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన రాయవేని మల్లయ్య అనే వ్యక్తి భీమదేవరపల్లి ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. అతని బ్యాగులో 15 అంబర్ ప్యాకెట్ లు లభ్యమయ్యాయి. ఈ మేరకు మల్లయ్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. అంబర్ ప్యాకెట్ల విలువ సుమారు రూ.7500 ఉంటుందని, ఎవరైనా నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్మిన, రవాణా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రాజు సూచించారు.

## కన్నుల పండువగా గణపతి హెూమం..



**కేసముద్రం,సెప్టెంబర్ 2:** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం లక్ష్మీ గణపతి హెూమం గుగ్గిళ్ళ అరవింద ఆచార్యుల ఆధ్వర్యంలో 18 మంది జంటలతో ఘనంగా నిర్వహించారు. ఈ హెూమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి లక్ష్మీ దంపతులు,సామ ప్రభాకర్ సృజన,కళ్లెం శ్రీనివాస్ మమత, లింగాల నేతాజీ స్పందన, కొడారి నాగేంద్రబాబు అనిత, కాసు సతీష్ సుమలత, కుడారి సాయికిరణ్ ప్రవల్లిక, సంఘ రమేష్ రక్షిత, మడుపు శ్రీనివాస్ రాణి, సామ శ్రీనివాస్ రజిత, పెండెం రాజవీరు నిర్మల, కొడారి సుధాకర్ హైమ, మండల భాస్కర్ జ్యోతి, షేకిడి రమేష్ రజిని, లింగాల యాకన్న స్రవంతి, శేకిడి వెంకన్న పద్మ, కుసుమ సంతోష్ రాధిక, ఎర్రం శెట్టి మల్లేష్ రమ దంపతులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన ఉత్తర ప్రదేశ్ ప్రజా ప్రతినిధులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):** తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల బృందం మంగళవారం ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల శిక్షణలో భాగంగా సొసైటీని సందర్శించినట్లు బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం పనితీరు, రైతులకు అందించే సేవలు, సబ్సిడీలు, సొసైటీ లావాదేవీలను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సిడిపిఓ స్వరూప రాణి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు.. బీఆర్ఎస్ నాయకుల ఫైర్..

- ఘోష్ నివేదికలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం
- దేవరుప్పుల మండల కేంద్రంలో రాస్తారోకో
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




**దేవరుప్పుల సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని, లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టును అపవిత్రం చేస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కాంగ్రెస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జనగామ – సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిలో నల్ల బ్యాడ్జీలు, జెండాలతో రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాలేశ్వరంపై సీబీఐకి ఇచ్చిన తప్పుడు నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వెనిక్కి తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి ఘోష్ కమిషన్ల పేరిట కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజల నుంచి కేసీఆర్‌ను దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మీద వేసింది బీసీ ఘోష్ కమిషన్ కాదని పీసీసీ కమిషన్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం రైతులకు యూరియా ఇవ్వడం కూడా సాధ్యం కావడంలేదనీ విమర్శించారు. రైతులకు వెంటనే యూరియా పూర్తిస్థాయిలో అందించాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య ఎండి కాసీమ్ మజార్ పాషా కూతాటి నరసింహులు తీగల సత్తయ్య బానోతు రాజన్న నాయక్ కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య గోపాల్ దాస్ మల్లేష్ గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ తోటకూరి రామచంద్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ చింత పరశు రాములు మేడ విద్యాసాగర్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ ఆనంద్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ నలుగూరి పరుశురాములు మేడ దయాకర్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

- రెవెన్యూ గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణీ...
- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...
- రైతులకు యూరియా పంపిణీ పై సమీక్షా సమావేశం...



**కేసముద్రం,సెప్టెంబర్ 2:** యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని, రెవెన్యూ గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణీ చేయనున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు మర్రి రంగారావు, దీకొండ వెంకన్న లతో మండలంలోని రెండు సొసైటీల పరిధిలోని రైతులకు యూరియా పంపిణీ మీద,వ్యవసాయ శాఖ, సహకార శాఖ, పోలీస్ శాఖల అధికారు లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారి మహబూబా బాద్ ఆదేశాల మేరకు యూరియా పంపిణీ రైతు భరోసా పోర్టల్ నుండి రెవిన్యూ గ్రామాల వారీగా డౌన్లోడ్ చేసి అటువంటి జాబితాను సీరియల్ నంబర్ ఆదారంగా ఒకరోజు ముందు రెవిన్యూ గ్రామాలలో లిస్ట్ పెట్టి రైతులకు తెలియజేసి యూరియా పంపిణి చేయాలని కోరారు. మండలానికి కావలసిన యూరియా తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలియ జేశారు. ధనసరి, కేసముద్రం సింగిల్ విండో చైర్మన్లు మాట్లాడుతూ.. టోకెన్ విధానం ద్వారా రైతులు చాలా ఇబ్బంది పడుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు టోకెన్ విధానం రద్దు చేసి, మంగళవారం నుండి రెవిన్యూ గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణి చేయాలని సూచించారు. ఈరోజు రైతు భరోసా లిస్ట్ ప్రకారం, కాట్రపల్లి రెవిన్యూ గ్రామం లో 222 బస్తాల యూరియా, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ఎస్సై మురళీధర్ సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్స్, సీఈఓలు, ఆయా క్లస్టర్ల ఏఈవో లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం కల్లూరి బిక్షపతి రమ, వన్నాల ధనుంజయ లలిత ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇమ్మడి వీరమణి అశోక్, ముత్తోజు రాము, చిలుకమారి నాగేశ్వర్,ఉప్పల శ్రీనివాస్, ఉప్పల సాయి, రాపాక ఉదయ్,గజ్జి సంతోష్ కుమార్, వన్నాల ధనుంజయ్,ఈగ శ్రీనివాస్, కోల నారాయణ,గజ్జి సునీత, ఉప్పల రాజేశ్వరి,ముత్తోజు దివ్య, వన్నాల లలిత,చిలుకమారి స్వప్న,జంపాల రజిత, రాపాక వైదేహి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని

# రాహుల్ గాంధీకి లేఖలు రాసి పంపిన ఉద్యమకారులు




**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి హామీలను నెరవేర్చాలని లేఖలు రాసి పంపించే కార్యక్రమం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉద్యమకారుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ గూగులోతు రాములు దేవ్ సింగ్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ సంగి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు ప్రకటించడం జరిగింది. ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారులకి 250 గజాల స్థలంతో ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఉచిత రైల్వే బస్సు సౌకర్యంతో పాటు నెలకు 25 వేల పెన్షన్ సౌకర్యం పదివేల కోట్లతో సంక్షేమనేది ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 20 నెలలు గడుస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్య మంత్రి నెరవేర్చకపోవడం బాధాకరమని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందింది కాబట్టే రాహుల్ గాంధీ కి లేఖలు పంపించడం జరిగింది అని అన్నారు. సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి దండయ్య,కమ్మగాని రమేష్, పోగు మార్కండేయ, బోరెడ్డి మల్లారెడ్డి,సింగా మహేందర్ రాజు, ఎడవెల్లి కొమరుమల్లు, గాదెపాక సోమన్న పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

### - గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న భారాస నేతలు





**డోర్నకల్ సెప్టెంబర్ 02: మేజర్ న్యూస్ (సూర్య)** డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరా నగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ రోజు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మాజీఎమెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ భారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్.కవిత హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు భారస మహిళ నేతలు ఇరువురిని సన్మానించారు.

## ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది

### - భారాస జిల్లా అధ్యక్షురాలు కవిత





**డోర్నకల్ సెప్టెంబర్ 02: మేజర్ న్యూస్ (సూర్య)** రైతులకు సరిపడ యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారాస జిల్లా అధ్యక్షురాలు కవిత అన్నారు.మంగళవారం రోజు డోర్నకల్ మండలంలోని గోల్లచర్ల, డోర్నకల్ టౌన్ వివిధ గ్రామాల్లో సోసైటీల వద్ద బారులు తీరిన ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడి వారి సమస్యలు సావధానంగా విన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.రైతులకు యూరియా కొరత లేకుండా సరిపడా యూరియా అందించాలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయం కోసం రైతులను ఆగం చేస్తున్నారని అన్నారు.రైతు సహకార సంఘాలు,ఫర్టిలైజర్స్ షాపులలో నిబంధనల పేరుతో రైతులకు యూరియా బస్తాలను కోత విధించడం సరికాదని యూరియా దొరకక రైతాంగం ఎంతో నష్టపోతున్నారని ప్రస్తుతం వరి, పత్తి రైతులకు యూరియాతో ఎంతో అవసరం ఉందని ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు యూరియా కష్టాలను తీర్చాలని యూరియా వస్తుందని వారం రోజుల నుంచి ప్రచారం చేస్తున్నారు.తప్ప యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

## క్రాంతి యూత్ ఆధ్వర్యంలో అల్లిరాణి సింధు యక్షగానం



**పాలకుర్తి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో శాంతినగర్ ప్రాంత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఏడు గంటలకు దర్దపల్లి వాస్తవ్యుడు గడ్డం జలంధర్ బృందంచె పల్లి రాణి చరిత్ర తనే సింధు యక్షగానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సిద్దు యక్షగాన కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణపతికి కుంకుమ పూజ





**మహబూబాబాద్‌టౌన్, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్(సూర్య):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక నందిని నగర్ లో గణేష్ విగ్రహం వద్ద మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో ఈ వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ విగ్రహం వద్ద కుంకుమ పూజ చేయడం వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అందరూ కలిసి ఈ కుంకుమ పూజ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా సారిక, కవిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి సంవత్సరం కుంకుమ పూజ నిర్వహించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం పాటు తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జనం చేస్తామని తెలిపారు. అందరం కలిసి ఈ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడి సన్నిధిలో దీపారాధన కార్యక్రమం

### - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం



**జనగామ సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య):** జనగామ జిల్లా కేంద్రంలోని వాసవి కాలనీ ఫేస్ - 2 లో నిర్వహించిన విగ్నేశ్వరుడి సన్నిధిలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో దీపారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు శివలింగం బొమ్మ గీసి దీపాలు వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఓ వైపు విద్యుత్ దీపాలంకరణ, ఈ కార్యక్రమంలో జిడిగం వీరేశం పుష్ప దంపతులు, మాశెట్టి సంతోష్ షాలిని దంపతులు, శివగారి కిరణ్ రజనీ దంపతులు, పల్లె గణేష్ కమల దంపతులు, చంద్రయ్య లక్ష్మి దంపతులు ,హరిప్రసాద్ పావని దంపతులు, వెంకటరాజు శిరీష, ప్రవీణ్ జ్యోతి, రాజేందర్ నీరజ దంపతులు, నాయిని శ్రీనివాస్ నళిని దంపతులు కాలనీ వాసులు స్థానికులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి




**నెక్కొండ, సెప్టెంబర్ 02 (సూర్య):** గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ,నెల నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేదనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నెక్కొండ మండల అద్యక్షులు బానోతు దేవేందర్ అధ్యక్షతన నెక్కొండ మండల పరిషత్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు బకాయి పడ్డారని, మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల రాష్ట్రంలో దాదాపు 200 మంది చనిపోయారని వారి కుటుంబాలు ఇన్సూరెన్స్ సౌకర్యము లేక వీధిన పడ్డాయన్నారు. అనేక సంవత్సరాల తరబడి పనిచేసిన కూడా ఉద్యోగ భద్రత లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా జనవరి 2025 నుండి ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని నేటికీ ఎనిమిది నెలలు గడిచినా కూడా ఈ వాగ్దానం అమలు కాలేదనన్నారు. ప్రస్తుతం వినాయక చవితి పండుగ విగ్రహాల వద్ద పనులు, దసరా పండుగ సందర్భంగా పనుల ఒత్తిడి పెరుగుతుందన్నారు. పండగ పూట పస్తులు ఉండకుండా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లింపులు జరిగేలా చూడాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . అనంతరం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి మండల ఉపాధ్యక్షులు ఈదినూరి సాయిలు కోశాధికారి ఇటికాల సాంబరాజు చెరుకు ప్రభాకర్ బిర్రు రమేష్ యాకా చారి బస్కే శ్రీను సింగారపుయాకయ్య కనకం కృష్ణఆంగోతు శ్రీను వీరన్న రాజు బాబూ యాక లక్ష్మి సుజాత హైమ సూరమ్మ నాగమ్మ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతన్నల కష్టాలు

- యూరియా పంపిణీలో తోపులాటలు
- తిండి తిప్పలు లేకుండా పోలీసుల అవస్థలు
- నిమ్మకు నీరెత్తినట్టు ఏవో వినయ్ కుమార్ పరిస్థితి



నర్సింహులపేట,సెప్టెంబర్02 సూర్య మేజర్ న్యూస్. యూరియా కోసం రైతన్నల కష్టాలు తిండి తిప్పలు లేకుండా పోలీసు వ్యవస్థ, నిమ్మకు నీ నెత్తినట్టుగా ఏవో వినయ్ కుమార్ పరిస్థితి.



రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. గత వారం రోజులుగా యూరియా కొరత కారణంగా రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తెల్లవారుజామునుండే రైతులు వందలాదిమంది రైతులు మరియు మహిళా రైతులు కూడా వరుసలో నిలుచున్నారు. పిఏసిఎస్ కు 440 బస్తాలు యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. టోకెన్లు ఇచ్చి అందరికీ యూరియా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ఇచ్చిన కూపన్లను రైతు వేదిక కార్యాలయం వద్ద రైతులకు ఇస్తుండగా ఒక్కసారిగా ఎగబడడంతో పోలీస్ సిబ్బంది అవస్థలు పడ్డారు. ఒకానొక దశలో తోపులాట కూడా జరిగింది. స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తోపుసలాటలో కింద పడబోయారు వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ నిమ్మకు నీరెత్తినట్టుగా మైక్ లో రైతుల పేర్లు చదువుతూ టోకెన్లను పంపిణీ చేశారు. మరుసటి రోజు ఇచ్చిన టోకెన్లకు యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అటు పోలీసులు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి తిండి తిప్పలు లేకుండా రైతులను వరుసలో ఉంచడానికి నానా అవస్థలు పడుతున్నారు. పూర్తిస్థాయిలో యూరియా పంపిణీ లోనే డ్యూటీలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. స్థానిక ఎస్ఐ సురేష్ తమ సిబ్బంది లేకుండా ఒక్క యూరియా భర్త కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో అగ్రికల్చర్ ఆఫీసర్ ఉన్నారంటే అర్థం చేసుకోండి. రైతుల పట్ల స్థానిక ఎస్ఐ సురేష్ అతను కూడా ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి కనుకనే చాలా ఇబ్బందులు పడుతూ అంతటి ఓపికతో కూపన్లు పంచి యూరియాను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.



## యూరియ కోసం బారులు తీరిన రైతులు





**గార్ల సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ ( సూర్య )** మండల కేంద్రంలో ని సొసైటీ కార్యాలయం ఎదుట అలాగే వ్యవసాయ అధికారులు ముందుస్తూగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లు వద్ద తెల్లవారుజాము నుండి రైతులు మహిళా లు యూరియ కోసం బారులు తీరారు. క్యూలైన్ లో నిలబడే ఓపిక లేక వృద్ధులు మహిళలు వారి చెప్పులను క్యూ లైన్ లో ఉంచారు. రైతులు యూరియ ను తీసుకోవడం లో ఎలాంటి ఆందోళనలు జరగకుండా స్థానిక ఎస్ ఐ రియాజ్ పాషా పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చోరువ తీసుకోని రైతులకు యూరియా పంపిణి చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**గార్ల సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ ( సూర్య ):** మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి భానోత్ హతి రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గా రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన గొప్ప నేత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమము లో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకూబ్ పాషా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోడేటి శీను గౌడ్ తదితలు పాల్గొన్నారు

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### - శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**పెద్దవంగర సెప్టెంబర్ 2 (సూర్య న్యూస్ )** పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి పద్మశాలి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సాహాలలో భాగంగా శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి రామ్మూర్తి, తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, బారాజు ఉపేందర్, సింగిటకు రమేష్, స్వర్గం సోమయ్య,, కుమ్మరి వీరయ్య, కుమ్మరి లక్ష్మణ్, ఉమ్మబోయిన సంపత్,, అహల్య, కే, అనూష, జ్యోతి,శ్రీలత, వీరమ్మ, పద్మ, సమ్మక్క యాకమ్మ పాల్గొన్నారు..